నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16




ఖైరతాబాద్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



జూబ్లీహిల్స్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

## అమ్మలా అన్నం పెడుతున్న

# హైదరాబాద్‌ను కాపాడుకుందాం



ఉరకలెత్తిన ఉత్సాహం... రోడ్‌షోలో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నినాదాలతో హోరెత్తిస్తున్న మహిళలు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మతకల్లోలాలే తప్ప.. అభివృద్ధి ఉండదు

జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో మంత్రి కేటీఆర్ రోడ్ షో



**'ఎన్నడూ లేనంతగా** హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉంది. ఈ ప్రశాంతత ఇలాగే కొనసాగాలన్నా.. పెట్టుబడులు రావాలన్నా..విశ్వనగరం కావాలన్నా.. బలమైన నాయకత్వం..స్థిరమైన బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం. కరెంటు, తాగునీరు, ప్రజా రవాణా మెరుగుపర్చుకున్నాం. వచ్చే టర్మ్‌లో 24 గంటల తాగునీరు, చెరువులు, డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపర్చుకుందాం. 400 కిలోమీటర్ల మేర అదనంగా మెట్రోను విస్తరించుకుందాం. అమ్మలా అన్నంపెడుతున్న హైదరాబాద్‌ను కాపాడుకుందాం'. అని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని.. బీఆర్‌ఎస్ అభ్యర్థులు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రసంగించారు. తొమ్మిదిన్నరేండ్లలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్నామని, అభివృద్ధిలో హైదరాబాద్ దూసుకుపోతున్నదని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మళ్లీ మతకల్లోలాలే తప్పు.. అభివృద్ధి ఉండదన్నారు.


లోపలి పేజీల్లో..


## హస్తం.. డొల్లతనం

బీఆర్‌ఎస్ అభివృద్ధికి.. కాంగ్రెస్ 'మ్యానిఫెస్టో' ముసుగు

ఇప్పటికే మొదలైన పనులు.. చేపడతామంటూ వింత ప్రచారం


15




## కాంగ్రెస్ దుకాణం బంద్ ఖాయం

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు


లోపలి పేజీల్లో..